ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 10 ఫిబ్రవరి , 2025 | పేజీలు :06


## ఆరోగ్యకేంద్రాల వైద్యసేవలు సద్వినియోగం


వివరాలు మెయిన్‌లో...

# అంతరించిపోతున్న అడవులు

*పచ్చని చెట్ల పై స్మగ్లర్ల గొడ్డలి వేటు

*అటవి భూముల ఆక్రమణలు

*అడ్డుకోలేకపోతున్న అధికారులు

**ప్రజాపక్షం/చందుర్తి :**కొంత మంది అక్రమార్కుల అత్యాశ వల్ల మండలంలో అడవులు,అటవి సంపద రోజురోజుకు అంతరించి పోతున్నాయి.జీవ కోటికి ప్రాణాదారమైన ఆక్సీజన్ అందించే పచ్చని చెట్లు స్మగ్లర్ల గొడ్డలి వేటుకి నేల కూలుతున్నాయి.కొత్త మొక్కలు నాటుతూ అడవులు వృద్ధి చేయడం ఏమో గానీ ఉన్న చెట్లను,అడవులను కాపాడడంలో అధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.వ్యవసాయ భూముల ధరలకు రెక్కలు రావడం తో అక్రమార్కులు అధికారుల అండదండలతో మండల వ్యాప్తంగా అడవి,అటవి సంపద దోచేస్తున్నారని మండల ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఒక వైపు అక్రమార్కులు అడవులను చదును చేస్తు వ్యవసాయ క్షేత్రాలుగా మారుస్తుంటే మరో వైపు మరి కొందరు విలువైన కలపను నరికి గృహ నిర్మాణ కిటికీలు,తలుపులు ఇతర పరికరాల తయారికి అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా అక్రమించిన భూములు తిరిగి ప్రభుత్వానికి ఇస్తుంటే మండలంలో మాత్రం రోజురోజుకు ఆక్రమణలు పెరుగుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.

***అడపదడప దాడులు***

క్షేత్ర స్థాయిలో ఇంత జరుగుతున్న మండల అధికారులు మాత్రం పై అధికారులకు అనుమానం రాకుండా తూతూ మంత్రంగా అడపదడప దాడులు చేస్తు మమ అనిపిస్తున్నారని బహిరంగంగానే విమర్శిస్తున్నారు.కొంత మంది కింది స్థాయి సిబ్బంది అక్రమార్కులతో చేయి వారికి సహకరిస్తున్నారని,కొంత మంది వద్ద డబ్బులు తీసుకొని సెలవు రోజుల్లో పనులు చేసుకోవలసింది సూచిస్తున్నారని వారి సహాకారం తోనే చదును చేసిన అటవి భూముల్లో బోర్లు సైతం వేస్తున్నారన్నారు. అధికారులకు డబ్బులు ఇవ్వని వారిని పట్టుకొని వాహనాలు సీజ్ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అడవులను కాపాడాల్సిన అధికారులే అడవుల నిర్మూలనకు కారకులు అవుతున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.





***సమన్వయ లోపం – అడవులకు శాపం***

రెవెన్యూశాఖ,అటవి శాఖ అధికారుల సమన్వయ లోపం అడవులకు శాపంగా మారుతోంది.అటవి ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న సనుగుల,దేవుని తండా,జలపతి తండా,లింగంపేట,కొత్తపేట ఇలా దాదాపు మండలంలోని అన్ని గ్రామాల్లో వందల ఎకరాల్లో భూమి ఆక్రమణలకు గురైందని మండల ప్రజలు బహిరంగంగానే చర్చిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు,సంబంధిత శాఖల అధికారులు నిఘా తీవ్రతరం చేసి కలప రవాణా అడ్డుకొని,ఆక్రమణలకు గురైన భూములను తిరిగి వెనక్కి తీసుకోక పోతే ముందు ముందు అడవులు అంతరించి పోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు.

---

# మిషన్ భగీరథ పైప్ లైన్‌కు లీకేజీ

వృథాగా పోతున్న తాగునీరు

పట్టింపు లేని అధికారులు..పాలకులు

**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి మరోసారి తూట్లు పడ్డాయి. ఇంటింటికీ మంచినీరు అందించే పథకం నీరుగారుతోంది.నాసిరకమైన పనులతో ప్రజాధనం వృథా అవుతోంది. పైపులైన్లు ఎక్కడికిక్కడ లీక్ అవుతున్నాయి. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం కేంద్రం నుండి గోవిందుపల్లె కు వెళ్లే మార్గంలో మిషన్ భగీరథ మేన్ పైప్ లైన్ లీకై నీరు వృథాగా చేనులోకి నీరు పోతోంది.ఇప్పుటి వరకు ఇదే స్థలంలో నాలుగైదుసార్లు మరమ్మ తులు చేపట్టినప్పటికీ అయిన యథావిధిగా పైప్ లైన్ లీకేజీ అవుతూనే ఉంది.మళ్లీ మరమ్మతు కోసం గత 15 రోజుల కింద జేసిబి తో గుంతతవ్వి మరమ్మతు చేయకుండానే వదిలి వేశారు.దీనిపై అధికారుల నిర్లక్ష్యంనికి నిదర్శనం అని ప్రజలు అంటున్నారు.మండలంలో చాలా గ్రామాలకు మిషీన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని పలు గ్రామల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.పైప్ లైన్ లీకై మురికి నీరు పైప్ ల ద్వారా గ్రామాలకు రావడంతో ప్రజలు అనారోగ్యలకు గురి ఆవుతున్నారాని,దీనిని మానిటరింగ్ చేసే మిషన్ భగీరథ అధికారుల పర్యవేక్షణ కరువు అయిందని పలువురు అంటున్నారు.వేసవి కాలం కావడంతో నీళ్ల గ్రామాలకు ప్రతి రోజు సరఫరా చేయవలసిన బాధ్యత మండలాధికారులపై ఉన్నా పట్టించుకోవడంలేదని వారానికి ఒకసారి అరకొర నీళ్లు వస్తున్నాయిని ప్రజలు చెపుతున్నారు.ఇప్పటికైనా మరమ్మత్తులు సక్రమంగా పూర్తి చేసి ఆయా గ్రామాలకు మంచి నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆయా గ్రామల ప్రజలు కోరుతున్నారు.



---

# ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా రాస్తారోకో..

వర్గీకరణ అన్యాయం-అసెంబ్లీ

తీర్మానాన్ని ఉపసంహరించు కోవాలని

మెట్టు ప్రసాద్ డిమాండ్..

**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా :**ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మండలంలోని కనకాపూర్ గ్రామంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పొరాట సమితి ఆదివారం రాస్తారోకో నిర్వహించింది.ఈ సందర్భంగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల అధ్యక్షుడు మెట్టు ప్రసాద్ మాట్లాడారు.ఎస్సి వర్గీకరణ చేయటం సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధమని అన్నారు.బహుజన వాదంతో రాజ్యాధికారం చేజిక్కుంచుకునే దిశగా ఎస్సి,ఎస్టి,బిసి,మైనారిటీలంతా కలిసి అడుగులేస్తున్న సమయంలో మనవాద పార్టీలన్ని కలిసి మంద కృష్ణ,హమారా ప్రసాద్ లాంటి వ్యక్తులను పెంచి పోషించి బహుజన రాజ్యాధికారానికి తూట్లు పొడిచాయని ఆవేధన వ్యక్తం చేశారు.ఎంత సేపు మాలలు దోచుకున్నారని విమర్శిస్తున్న మందకృష్ణకు వందల ఏండ్లూ శూద్రులను ఆర్థికంగా,సామజికంగా దోచుకున్నారని అగ్రవర్ణాలను విమర్శించే ధమ్ము ఉందా అని ప్రశ్నించారు.మందకృష్ణ బ్లాక్ మేయిల్ రాజకీయాలకు తలొగ్గి అసెంబ్లీలో తీర్మాణం చేసి సిఎం రేవంత్ రెడ్డి ఆయన స్తాయిని తగ్గించుకున్నారని ఎద్దేనా చేశారు.బిజేపి కి ఓట్లు వేయించి మందకృష్ణకు అధికార కాంగ్రెస్ పార్టీ తలొగ్గటం సిగ్గుచేటన్నారు.మంద కృష్ణ చెప్పినట్లు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నడుచుకోవటం ఆత్మహత్య చేసుకున్నట్లేనని విమర్శించారు.2004 లో వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని తీర్పు ఇచ్చిన సుప్రింధర్మాసనం 2024లో రాష్ట్రాలకు అధికారం ఉందని చెప్పటం రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్లే ఉందని మండిపడ్డారు.సామాజికంగా అంటరాని తనం,వెనుకబాటు తనం నిర్మూలనకోసం అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ లను రాజకీయ పలుకుబడి,బ్లాక్ మెయిలింగ్,జనాభా ధామాష ప్రకారం నిర్ణయించటం న్యాయ వ్యవస్థను భ్రష్టు పట్టించటమేనని అన్నారు.ఇప్పటికైనా సిఎం,రాష్ట్ర ప్రభుత్వం పునః సమీక్షించి తీర్మానాన్ని రద్దు చేసి యాదావిధి ఎస్సి రిజర్వేషన్ ని కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మాలలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 42 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన 1982–83 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. చదువు చెప్పిన గురువులు హెడ్మాస్టర్ వెంకటనర్సయ్య, ఉపాధ్యాయులు నరహరి శర్మ, భూపతిరెడ్డి, సత్యనారాయణ రెడ్డిలను శాలువా మెమొంటో పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విధ్యార్థులు ఒకరికొకరు అప్యాయంగా పలకరిస్తూ ఆనందంగా గడిపారు. పాఠశాలకు రూ.50 వేలు విలువ చేసే సౌండ్ సిస్టంను ఇందుర్తి గ్రామవాసి కె.సదాశివ ఎస్సెస్సీ బ్యాచ్ తరపున పాఠశాలకు




అందజేశారు. సదాశివను పూర్వ విధ్యార్థులు శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో పూర్వ విధ్యార్థులు శ్రీనివాస్ రెడ్డి, సింగరేణిలో జనరల్ మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ అంజయ్య, అశోక్ రెడ్డి, టీచర్లు వివేకానంద చిట్టంపల్లి, అడ్వకేట్ రాజారారెడ్డి, బాగ్యరెడ్డి, వ్యాపారవేత్తలు కృష్ణమూర్తి, అసిస్టెంట్ ఇంజనీర్ పద్మ, లక్ష్మి, శారద తదితరులున్నారు.

## మత్స్యగిరీంద్రుని సన్నిధిలో నరేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్ర స్వామిని ఆదివారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన మత్స్య గిరీంద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయనకు అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి నరేందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో హుజురాబాద్ ప్రైవేట్ పాఠశాల కరెస్పాండెంట్ మాడ రాజిరెడ్డి, కొండాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు మహేందర్‌రెడ్డి, సాగర్, గరిక ప్రభాకర్ తదితరులున్నారు.

## బిజెపి నేతల సంబరాలు



**ప్రజాపక్షం/రామడుగు:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మెజార్టీ స్థానాలు గెలిచిన సందర్భంగా బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీమండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి, నాయకులు పోచంపెల్లి నరేష్, పురెళ్ల శ్రీకాంత్ గౌడ్, సంటి జితేందర్, కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు, కళ్లెం శివ, బండారి శ్రీనివాస్, బొమ్మకంటి భాస్కర్ చారి, కారుపకల అంజిబాబు, కడారి శ్రీనివాస్, పల్లపు చిరంజీవి, రాగం కనకయ్య, ఉత్తెమ్ కనకయ్య తదితరులున్నారు.

## ఆదివరాహస్వామి క్షేత్రంలో భక్తుల సందడి

**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని స్వయంభూగా నల్ల రాతి బండ పై వరాహరూపంలో వెలిసిన ఆదివరాహ స్వామి క్షేత్రంలో ఆదివారం భక్తుల సందడి నెలకుంది. స్వామి వారి క్షేత్రం చుట్టూ ప్రదక్షణాలు చేసి, అలాగే ఆలయం ఆవరణలో గల సుబ్రహ్మణ్య స్వామి, నాగదేవత, స్వామి వారి పాదముల చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు మొక్కుకున్నారు. మరికొంత మంది భక్తులు తమ కోర్కెలు ఫలించాలని స్వామి వారికి ముడుపులు కట్టారు. హారతి, ఆశీర్వచనాలు తీసుకున్న అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం ఆవరణలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు అన్న దాతలు భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.



## అరసం కార్యవర్గసభ్యులు లెనిన్‌కు అభినందన



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం తభితా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్ పుట్టిన రోజు సందర్భంగా లెనిన్ తల్లి తండ్రులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాజీ అధ్యక్షులు వై గట్టయ్య, వారి సతీమణి రాజేశ్వరి దంపతులు ఆశ్రమ పిల్లల సమక్షంలో తన కుమారుడు లెనిన్ చే పుట్టిన రోజు కేక్ ను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆశ్రమ పిల్లలకు అన్నదానం నిర్వహించి వారికి శుభాశీస్సులు అందజేశారు. ఆశ్రమ పిల్లలందరూ మంచిగా చదువుకొని దేశానికి సేవలు అందించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గట్టయ్య ఆకాంక్షించారు. నిరాశ్రయులైన పిల్లలను చేరదీసి వారికి జీవనం తో పాటు విద్యాబుద్ధులు చేప్పిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ విమల దంపతుల ను గట్టయ్య అభినందించారు. ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## రామగిరిలో విజయోత్సవ సంబరాలు



**ప్రజాపక్షం/రామగిరి :** ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అఖండ విజయం సాధించడంతో రామగిరి మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ పీఠాన్ని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపికైవసం చేసుకుందని మూడేసి సార్లు అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ మరియు ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలు నమ్మలేదని బిజెపి పార్టీకి ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. నరేంద్ర మోడీ చేసే అభివృద్ధికి ఆకర్షితులై బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ మరియు ఆమ్ ఆద్మీ పార్టీలు చేసే స్కాంలను ప్రజలు గ్రహించి ఇప్పుడు ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతున్నారని రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా ఇదే జరుగుతుందని అన్నారు. బిజెపి పార్టీ మతాలకు వ్యతిరేకం కాదని దానికి ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయమే ఒక ఉదాహరణ అని చెప్పుకొచ్చారు.బిజెపి నాయకులు కొత్త కమలాకర్, కందుల రమేష్, సిరారపు వెంకటేష్, కందుల మహేష్, మునుగోటి రాకేష్, గసిరెడ్డి నాగరాజు, జక్కుల అజయ్, కలికోట రమణ చారి, చెల్కల ఆదిత్య పాల్గొన్నారు.



## మల్లిఖార్జునస్వామి క్షేత్రంలో భక్త జనుల సందోహం

**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గల గత 400 సంవత్సరాల క్రితం వెలిసిన మల్లిఖార్జున స్వామి క్షేత్రంలో ఆదివారం అధిక సంఖ్యలో భక్త జనులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని, ఆలయం ఆవరణలో పట్నాలు వేసి, బోనాలు పోసి చెల్లింపులు చేశారు. శివసత్తులు పూనకాలతో హోరెత్తించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండే కాకుండా ఇక్కడకు దూర ప్రాంతాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ప్రతి బుధ, ఆదివరాల్లో భక్త జనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మల్లిఖార్జున స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు.

## చిలుముల స్వప్న నియామకం



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆర్నకొండ గ్రామానికి చెందిన చిలుముల స్వప్న రెండవసారి తిరిగి ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నారు. రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి చెందిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ సంధర్బంగా చిలుముల స్వప్న తన నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆకట్టుకున్న పూర్వ విద్యార్థుల కలయిక



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గల మూర్తి విద్యాలయంలో 1994–2000 సంవత్సరము మధ్య విధ్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి జూలపల్లి పద్మశాలీ సేవా సంఘం భవనంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ గురువులకు శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం చేశారు. భవిష్యత్లో ఇలాగే ఒకే విద్యా సంస్థలో కలిసి చదువుకున్న విద్యార్థులమంతా ప్రతి ఏడాది తప్పని సరిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు.అప్పటి మూర్తి విద్యాలయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంట వెంకటేశం, బండి శ్రీనివాస్, పిల్లి రాజేశం, శేషం రమేష్ చంద్ర భార్గవ్, సముద్రాల వేణుగోపాల చార్యులు, కోల శ్రీనివాస్, చొప్పరి తిరుపతి, అబ్బిడి రాంరెడ్డి, తీగల మధునయ్య, చిర్రం పోచమల్లు, పెరటి అశోత్రెడ్డి, బాలూరి పూర్ణచందర్, రమేష్, కొలిపాక శంకర్, వేముల రాజకుమారి, కొలిపాక లక్ష్మి, బి. రాజలింగులతో పాటు అలనాటి విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్లివిరిసిన స్నేహ బంధం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మం డలంఅడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ఉన్నత పాఠశాలలో 1993–94 బ్యాచ్‌లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలోనిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు 31 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఉపాధ్యాయులు కేదారి ఐలయ్య,ఓరుగంటి రవీందర్, స్వామితో పాటు పూర్వ విద్యార్థులువీరాచారి, చిగురు విద్యాసాగర్,ఎం శంకర్, అనుము రామస్వామి, నిమ్మతి రాజేందర్, నిమ్మది మహేందర్, స్వప్న,స్వరూప, తాత పోషమల్లు, పింగిలి సంజీవరెడ్డి, రవీందర్‌రావు, గోలి రాజేష్ పాల్గొన్నారు.



# విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా

## మార్నింగ్ వాకర్స్‌ని కలిసిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలు ఆదివారం కరీంనగర్‌లోని ఎస్సారార్ కాలేజీలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి జరగబోయే ఎన్నికల్లో బిజెపికి మద్దతివ్వాలని కోరారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు, ఉద్యోగ ఉపాధ్యాయుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు అవకాశం ఇస్తే వారు ఏమీ చేయలేదనే భావన పట్టభద్రుల్లో, టీచర్స్‌లో ఉందన్నారు. అధికారంలో లేకపోయినా ఇక్కడ పట్టభద్రుల, విద్యారంగ, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల కోసం కొట్లాడింది బిజెపియేనన్నారు. అందుకే పట్టభద్రులు, టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారన్నారు. పట్టభద్రులు, టీచర్స్ బిజెపి పట్ల చూపుతున్న ఆదరణ, విశ్వాసాన్ని మరింత పెంచుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు. పట్టభద్రులు, టీచర్స్ తమ మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపికి వేసి గెలిపించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్‌రావు, వైద రామానుజన్ ,బండ రమణారెడ్డి, పాదం శివరాజ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, రాగి సత్యనారాయణ, కొండాల్‌రెడ్డి ఉన్నారు.

## ట్రస్మా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కార్యవర్గం



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ ః** కాగజ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్రీయ కార్యదర్శి రమేష్ రావు, తెలంగాణ రాష్ట్రీయ కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వహణ సంఘం (ట్రస్మా) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం కాగజ్‌నగర్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తాజుద్దీన్, ఉపాధ్యాక్షులు షేక్ సమీల్, కోశాధికారి స్నేహంఫో, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నూతన అధ్యక్ష,తాజుద్దీన్, ఉపాధ్యక్షులు షేక్ జమీల్‌కు పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీరు సుజాత అలీ హాసిని, హాసీబ్ ఉల్ హక్, హహారాజు, హుస్సేన్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాంలో బిజెపి సంబరాలు



**ప్రజాపక్షం/అంతర్గాం :** దిల్లీలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో భాజపా పార్టీ గెలుపొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం సంబరాలు జరిపారు. భాజపా మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. గత పన్నెండు సంవత్సరాలుగా ఆప్ పార్టీ ప్రభుత్వ స్కామ్‌లకు విసిగిపోయిన ప్రజలు చీపురుతో ఆ పార్టీని ఊడ్చి పెట్టడం పట్ల ప్రజాతీర్పుకు ఎవరైన తలవంచక తప్పదన్నారు. 27 ఏళ్ల తర్వాత భాజపా ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నికల్లో గెలిపించడం పట్ల అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు బాణాల స్వామి, అలకుంట మల్లేష్, మాడ ప్రభాకర్‌రెడ్డి, బాలసాని సత్యం, తమ్మనవేణి మల్లేష్, కొండయ్య, గంగారం, తోటపల్లి సతీష్, కుమార్, మిడివెల్లి అంజి, రంగు సాయి, ఆకుల హరీష్, కొల్లూరి లక్ష్మణ్, రాముగౌడ్, గద్దల మహేష్, కందుల సత్తయ్య, తీగుట్ల నవీన్‌లు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/మంథని:** అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా ప్రజా పంపిణీ బియ్యం పక్కదారి పడుతోంది. ఆదివారం మంథని నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా మండలంలోని నాగారం వద్ద రేషన్ బియ్యాన్ని మంథని పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటో ట్రాలీలో 20 ప్లాస్టిక్ సంచుల్లో ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న తొమ్మిది క్వింటాళ్ల బియ్యంను పట్టుకున్నారు. రేషన్‌బియ్యంపై ఆరా తీయగా బిట్టుపల్లికి చెందిన కాసు రాజు అనే వ్యక్తి మహారాష్ట్రలోని సిరొంచకు బియ్యం తరలిస్తున్నట్లు ఆటో ట్రాలీ డ్రైవర్ కుర్ర సమ్మయ్య తెలిపారు. ఆటోను, బియ్యం ను స్వాధీనం చేసుకుని తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ రమేష్ తెలిపారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం




**ప్రజాపక్షం/ చింతలమానేపల్లి ః** ప్రతీ ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు చిలిపి పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కానీ మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం ఆనందం బాల్యం స్మృతులు కరచలనాలు చెమ్మగిల్లిన కళ్లతో ఆలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయసు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణం కోలాహాలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగుపెడుతూనే హోదాలు మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చింతలమానేపల్లి మండలంలోని బాబాసాగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 1984 1985 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఒక పండుగలాగా మారింది. నాలుగు దశాబ్దాల తర్వాత ఎక్కడెక్కడో వెళ్లిన వారు కొందరు ఎక్కడెక్కడో స్థిరపడిన వారు కొందరు ఉద్యోగాల్లో కొందరు సహా ధర్మసహధర్మచరినిలుగా కొందరు వివిధ స్థితిలో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలు క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు విద్య నేర్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎవరి గమ్యస్థానాలకు వారు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగర స్వామి, మల్లయ్య, మురళీధర్ రావు, ప్రభాకర్ రావు, హనమంత్ రెడ్డి, షఫీ హైమద్, రూప,చారి పూర్వ విద్యార్థులు శ్యామ్‌రావు, శ్రీనివాస్, పర్ష చంద్రశేఖర్, దుబ్బుల నానయ్య, ఎలుముల మల్లయ్య, సత్పుతే తుకారాం ఎలుముల నాందేవ్, మస్కూర్, డోకె నారాయణ, రౌతు చరణ్ దాస్, తదితరులు పాల్గొన్నారు.



## గాంధారి మైసమ్మ, ఊరి పోచమ్మలకు మొక్కులు

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ ః** కాగజ్‌నగర్ మండలం పెద్దవాగు వద్ద గల గాంధారి మైసమ్మ, ఊరి పోచమ్మ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం పెద్దవాగు పంప్‌హౌజ్ సమీపంలో జరిగే మినీ మేడారం జాతర సందర్భంగా మొక్కలు చెల్లించుకున్నట్లు భక్తులు తెలిపారు. అదే విధంగా సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద అధిక సంఖ్యలో భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలోజు శ్రీనివాస్, మంద రాజయ్య, పిరిసింగుల శ్రీనివాస్, కోట శంకర్, తిరుపతి ఆదే పాల్గొన్నారు. ఈనెల 12 నుండి 15వ తేదీ వరకు మినీ మేడారకు కాగజ్‌నగర్ పట్టణంతో పాటు జిల్లాలోని ఆయా ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధ్యక్షులు తుమ్మ రమేష్ తెలిపారు.

## గురుకుల వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ః** ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలోని మహాత్మజ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అనంతకు ముందు పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. విద్యార్థినిలు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపల్ రత్నాబాయి, ఉపాధ్యాయులు, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమాజంలో ఐక్యతతోనే శాంతి సామరస్యం

## అంబేద్కర్ సంఘం నాయకులకు మసీద్ కమిటీ సన్మానం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణం అశోక్‌నగర్‌లోని జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులను ఆదివారం సన్మానించారు. దళిత బహుజన అణగారిన వర్గాల చైతన్యం, సామాజిక మార్పు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సంఘం నాయకులకు ముస్లింల పవిత్ర మత గ్రంథమైన ఖురాన్ ను బహుకరించారు. విజట్ అవర్ మసీద్ కార్యక్రమంలో భాగంగా నాయకులను సన్మానించినట్లు ముస్లిం పెద్దలు తెలిపారు. సమాజంలో ఐక్యత శాంతి సామరస్యం సోదర భావాన్ని పెంపొందించేందుకు జామా మసీద్ హైలే అదిష్ మజీద్ కమిటీ పనిచేస్తున్నదన్నారు. ఇస్లాం ముస్లింల పట్ల ఉన్న అపోహాలను తొలగించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. గోదావరిఖని ప్రాంతంతోపాటు హైదరాబాద్ వంటి మహానగరాల నుంచి కూడ ముస్లిం పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. పెద్దపల్లి సెషన్ కోర్టు, ప్రభుత్వ న్యాయవాది శ్రీమారే కిశోర్, సీనియర్ జర్నలిస్టు ఎస్సీ, ఎస్టీ అట్రాసీటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంటు బొంకూరి మధు, సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్‌బాబు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గొర్రె రమేష్, సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.నవాబ్‌లను సన్మానించి ఖురాన్‌లను బహకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పొనుగంటి రాజనర్సు, జూల మోహన్, మసీదు కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రాహు, ముస్లిం పెద్దలు అబ్దుల్లా, జావేద్, ఎస్కె.ఫారూక్, అబ్దుల్ అదీ, ఫయాజ్, హకీమ్, ఎండి.ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతోనే శక్తిసామర్థ్యాలు పెంపు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ ః** ఆటలు విద్యార్థుల శక్తిసామర్థ్యాలను పెంచుతాయని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి మండలం నిమ్మనపల్లిలోని పల్లవి పాఠశాలలో స్పోర్ట్స్ అకాడమీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూపిల్లలుశారీరకంగా ఎదిగినప్పుడే వారి ఆరోగ్యం బాగుం టుందని, చదువుల్లో రాణిస్తారని అన్నారు. పెద్ద పెల్లి లో స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభించడం శుభ పరిమణామమని అభినందించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పల్లవిపాఠశాలయాజమాన్యం శోభరాణి ఎల్.రాజయ్య, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్‌రావు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు సన్మానం..



ప్రజాపక్షం/కడం:కడం మండలంలోని లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్మల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ గా ఎంపికైనటువంటి తుమ్మల మల్లేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ కడం మండల యువజన అధ్యక్షులుగా ఎన్నికైనా రేంకల శ్రీనివాస్ యాదవ్ లకు ఆదివారం రోజున ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోదాసు రాజన్న,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,నిర్మల్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు తరి శంకర్,మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఊరే జలజ,బిసిఅధ్యక్షుడు నరసయ్య,ఆకుల లచ్చన్న,ముస్కు రాజేందర్ రెడ్డి,బొంగు గంగాధర్ గౌడ్,కసుల భూమన్న గోష్కుల మల్లేష్,పడాల లింగన్న ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నా రు.

## ముత్యాల పోచమ్మ బొనాలు..

ప్రజాపక్షం/కడం :కడం మండలంలోని పాత కొండుకూర్ గ్రామంలో గల ముత్యాల పోచమ్మ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆదివారం రోజున అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బొనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తు లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నా రు.

## పల్లెల్లో మొదలైన స్థానిక ఎన్నికల సందడి

ప్రజాపక్షం/ వీర్నపల్లి:స్థానిక సంస్థల ఎన్నికలు ఈ నెలలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం కసరత్తు చేయడంతో పల్లెల్లో ఎన్నికల సందడి మొదలైంది. మండలంలో మొత్తం 17 గ్రామాలు,132 వార్డులుండగా 11863 ఓటర్లు ఉన్నారు. మూడు విడతలలో ఎన్నికలు నిర్వహణ ఉండగా, రిజర్వేషన్ల జాబితా కోసం వేచి చూస్తున్నారు. పలు గ్రామాలలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆశావాహులు పార్టీ ముఖ్యనేతలతో మంతనాలు జరుపుతూ పోటీ కోసం సన్నద్ధం అవుతున్నారు. ఇదిలా ఉండగా ప్రజలు మాత్రం నిస్వార్థంగా ఉండి, గ్రామాభివృద్ధికి పాటుపడే వ్యక్తులకు పట్టం కట్టే యోచనలోఉన్నారు.

## 'అల్బెండజోల్' మాత్రల పంపిణీ కార్యక్రమం వాయిదా

ప్రజాపక్షం/వెల్గటూర్: జాతీయ నులిపురుగుల నివారణ కొరకు సోమవారం నిర్వహించాల్సిన అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం రద్దు చేసినట్లు, అంబారీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పల్లెర్ల లవకుమార్ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చిన్నపిల్లలు రక్తహీనత బారిన పడకుండా వేసే ఈ మాత్రల పంపిణీ కార్యక్రమం వాయిదా వేసినట్లు తదుపరి తేదిని వైద్య ఆరోగ్య శాఖ సూచనల మేరకు ప్రకటిస్తామని వైద్యాధికారి లవకుమార్ తెలిపా రు.

## ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు వారధిగా పిఆర్‌టియు సంఘం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ప్రభుత్వానికి ఉపాధ్యాయులు మధ్య వారధిగా పిఆర్‌టియు సంఘం కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పిఆర్‌టీయు సంఘ భవనంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలు పలు సంవత్సరాలు వివిధ హోదాల్లో సంఘానికి విద్యారంగానికి సేవలందించిన రామరావు, సాయిలు, జ్యోతి, భవంతి, గోవర్ధన్, రాజేందర్‌గౌడ్, నర్సింహారెడ్డి, సుదర్శన్‌గౌడ్, రాజేందర్‌సింగ్‌లను జిల్లా శాఖ పక్షాన సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు మధ్య వారధిగా పిఆర్‌టియు సంఘం పని చేస్తున్నారు. ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపుతున్న ఏకైక సంఘంపిఆర్‌టియు అన్నారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు రామారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవనస్థితిగతులను మార్చి ఎన్నో సమస్యలను పరిష్కరించిన ఏకైక సంఘం పిఆర్‌టియు మాత్రమే అని కొనియాడారు.

ఉపాధ్యాయులకు భవిష్యత్తులో కూడా అండగా ఉండే సంఘం ఒక్క పిఆర్‌టియు, టిపిస్ మాత్రమేనని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వంగ మహేందర్‌రెడ్డిని గెలిపించి సంఘానికి మరింత బలాన్ని ఇవ్వాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్‌రెడ్డి, కిషన్‌లను కోరారు. కార్యక్రమంలో సరిత, రాధ, వరలక్ష్మి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, సాయిరెడ్డి, గోవర్ధన్, భూమయ్య, వరప్రసాద్, అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్, థామస్, ధనరాజ్, లింగం, కిషోర్, విజయ్ భాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలను అలరించిన 'న్యూ క్రియేటివ్ ఈవెంట్స్ ఎంటర్‌టైన్‌మెంట్'



ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :సమాజానికి తమవ ంతు ఏదైనా చేయాలన్న సదుద్దేశంతో నేటి యువత ఇతరులపై ఆధారపడక నూతన ఆలోచనలతో ఆర్థిక వనరులను సమకూర్చుకొనుటకు చేసిన ప్రయత్నమే న్యూ క్రియేటివ్ ఈవెంట్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అని, మొట్టమొదటిసారిగా నిజామాబాద్ పట్టణ ప్రజలకు రుసుముతో కూడిన సా ంస్కృతిక కార్యక్రమం అని సుదా ఛైర్మన్ కేశ వేణు అ న్నారు. శనివారం రాత్రి స్థానిక ఎస్ఎఫ్ఎస్ పాఠశాల ఆవరణలో న్యూ క్రియేటివ్ ఈవెంట్స్ ఎంటర్‌టైన్‌మెంట్ అధ్వ ర్యాగ్‌తో స్థానిక యువి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ సృజన్‌రెడ్డి, హోప్ హాస్పిటల్స్, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల వారి సౌజన్యంతో నిజామాబాద్ పట్టణ ప్రజలకు సాయం సం ధ్య వేళలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. మరో అతిథిగా పాల్గొన్న యువి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మె ంట్ వ్యవస్థాపకులు సృజన్‌రెడ్డి మాట్లాడుతూ యువత తమ ఆలోచనలతో సమాజానికి ఎంతో కొంత చేయాలన్న సదుద్దేశంతో ఆర్థిక వనరులను ఏర్పాటు చేసుకొనుటకు నూతన ఆలోచనలతో ఇలాంటి సరికొత్త కార్యక్రమాన్ని నిజామాబా ద్ పట్టణ ప్రజలకు అందిస్తు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని అ ందించుటకు తొలి ప్రయత్నమే ఈ ఎంటర్ టైన్‌మెంట్ కా ర్యక్రమం అని, ఇది నిజామాబాద్ ప్రజల సహకారంతో వి జయవంతమైందని అన్నారు. కార్యక్రమాన్ని ఆదరించిన ప్రజలకు నిర్వాహకుడు చందు శుభాభినందనలు తెలిపా రు.పద్మ బృందం తమ పాటలతో పట్టణ ప్రజలను మైమరిపించారు. కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందించిన యువి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ సృజన్‌రెడ్డి, హోప్ హాస్పిటల్స్ నిజామాబాద్ నుండి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ రాకేష్, ఎస్ఎఫ్ఎస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెవరెండ్ జాయ్ థామస్, నిర్వాహకులు క్రాంతి, సురేష్ గౌడ్, సాయిబాబా, నిజామాబాద్ పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐకమత్యానికి మారుపేరు 'ఆర్సపల్లి'



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :ఊరంతా ఐకమత్యం గా ఉంటే ఏదైనా సాధించవచ్చని అందుకు నిదర్శన ఆర్సప ల్లి అని రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్ పి లుపునిచ్చారు. నగర శివారులోని 15వ డివిజన్ ఆర్సపల్లి లో మాజీ కార్పొరేటర్ లావణ్య నవీన్ దంపతులకు ఆ త్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి గ డుగు గంగాధర్‌తో పాటు సీనియర్ నాయకులు నరాల ర త్నాకర్, రాంభూపాల్, ప్రీతం, మాజీ కార్పొరేటర్లు పాల్గొని మాట్లాడారు. ఏ గ్రామమైన ప్రాంతమైన సమిష్టి కృషితో ముందుకెళితే అభివృద్ధి సాధ్యమని సూచించారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ఆ ప్రాంత ప్రజల మన్నన లు అందుకున్నప్పుడే ఆ పదవికి సార్థకత ఉంటుందన్నారు. పూర్తిగా గ్రామీణ వాతావరణం కలిగిన ఆర్సపల్లిలో గత ఐ దేళ్లగా అనేక అభివృద్ధి పనులు జరిగాయని గడుగు గుర్తు చేశారు. రైతు సమస్యలు తన దృష్టికి తెస్తే కమీషన్ ద్వారా ప్రభుత్వంతో పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమ ంలో కళాకారులు సిర్ప లింగం, సవిత బృందం ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నాగయ్య, సాయిలు, గంగాధర్, రాజన్న, అబ్బయ్య, కిరణ్ పాల్గొన్నారు.

## ఫ్రీ హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే




ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల పట్టణంలోని అద్రి హాస్పిటల్ (పాత మేయో ఆసుపత్రి ) లో ఆదివారం రోజున జగిత్యాల పట్టణ కెమిస్ట్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్ షైన్ హాస్పిటల్ కరీంనగర్ వారి ద్వారా ఫ్రీ మె గా హెల్త్ క్యాంప్ నిర్వహించగా క్యాంప్ లో పాల్గొని హెల్త్ క్యాంప్ లో సేవలు అందించిన వైద్యులను, సిబ్బందినీ జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ సత్కరించి వా రు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో రోగం వచ్చిన తర్వాత కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందని, ఫ్రీ హెల్త్ క్యాంప్ ద్వారా బీద మధ్యతరగతి ప్రజలకు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం ఆనందదాయకం అని, ప్రజలు ప్రతి రోజు శారీరక శ్రమ, వ్యాయామం చేయటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునీ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, జగిత్యాల మాజీ ఐఎంఎ అధ్యక్షులు డా.తాటిపాముల సురేష్, నర్సయ్య, శంకర్, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశం



ప్రజాపక్షం/వెల్గటూర్:జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలోని నేతకాని కుల సంఘ భవనంలో ఆదివారం సంఘ సభ్యులతో ఆత్మీయ సర్వసభ్యసమావేశాన్ని నూతన పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. నేతకాని సంఘం పెద్ద మనుషులు, సభ్యులు మహిళలు అందరు కలిసి సంఘ అంతర్గత సమస్యలు, సంఘం అభివృద్ధికై అందరు ఏకతాటిపై ఉంటూ నియమ నిబంధనలకు అనుకూలంగా , కట్టుబడి ఉండాలని నిర్ణయం తీసుకొన్నారు. అనంతరం అధ్యక్ష , ఉపాధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ అధ్యక్షులు మోతె సత్యం, ఉపాధ్యక్షులు దర్శనాల నరేష్, యువజన సంఘం అధ్యక్షులు జాడి శ్రవణ్‌కుమార్, ఉపాధ్యక్షులు చెరుకు శివమారుతి, ప్రధాన కార్యదర్శి చెరక మల్లేశం, కోశాధికారి మోతె లక్ష్మణ్, సహాయ కార్యదర్శి దూట నరసింహులు, ప్రచార కార్యదర్శి దర్శనాల తిరుపతి, కార్యవర్గ సభ్యులు దూట సత్యం, కార్యవర్గ నిర్వహణ అధ్యక్షులు మంచినీళ్ల కుమార స్వామి సంఘం సర్వ సభ్యులు పాల్గొన్నారు

## అవినీతి ప్రభుత్వాన్ని ఓటుతో తిప్పి కొట్టారు..



ప్రజాపక్షం/బాన్సువాడ:ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో అవినీతి ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు ఓటుతో ఆప్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పి బిజెపి పార్టీని మెజార్టీతో గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ప్ర త్యేక కృతజ్ఞతలు అని అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నీతి నిజాయితీతో పా లన సాగిస్తామని చెప్పిన మాటలకు ప్రజలు నమ్మి ఓటు వే స్తే లిక్కర్ స్కాం, తదితర కుంభకోణాల్లో అవినీతికి పాల్పడి జైలు జీవితం గడిపిన వ్యక్తికి ఢిల్లీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఢిల్లీ ప్రజలు ఇ చ్చిన స్ఫూర్తితో స్థానిక సంస్థలు, సర్పంచ్, మునిసిపల్ ఎన్నికల్లో విజయం సాధించే దిశగాప్రతిఒక్కరుకృషి చేయాలన్నారు. రా ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరుస్తామన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపిటిసి



ప్రజాపక్షం/మల్యాల: జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి , బిఆర్ఎస్ పార్టీకి చెందిన దూస వెంకన్న ఆదివారం రోజున చొప్పదండి నియోజకవర్గం ఎంఎల్ఎ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకన్నను సీనియర్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్, బట్టు విజయానంద్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, నక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రులకు, ప్రభుత్వానికి వారధిగా ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి

* హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి మెజారిటీ ఇస్తాం
* విద్యారంగ సమస్యలపై దృష్టి సారిస్తాం
* హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్



**ప్రజాపక్షం / హుజూరాబాద్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి భారీ మెజార్టీతో మండలికి వెళ్లడం ఖాయమని హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాలులో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డితో పాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని, ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా 13వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు పనిచేసి హుజురాబాద్ నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. 42 నియోజకవర్గాలకంటే హుజురాబాద్ నుంచే అధిక మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు. విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు. విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. 54 ఏళ్ల వయస్సులో 54 విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని, ఒక ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చి యువతకు భరోసా కల్పించారని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో పారదర్శకంగా బదిలీలు, పదోన్నతులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు. ప్రైవేట్ జూనియర్ డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న ఫీజు రీయంబర్స్‌మెంట్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరో రెండు నెలల్లో పరిష్కరిస్తానని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను పునరుద్దరించి ఈ లైబ్రరీగా తీర్చిదిద్దుతానని, ఈ లైబ్రరీని 70 వేల రూపాయల సొంత నిధులతో శాశ్వత షెడ్డు నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్యప్రసన్న రెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి స్వామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుగుణాకర్ రెడ్డి, ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్, హుజురాబాద్ పట్టణ, మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత, రాధ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు, సొల్లు బాబు, లావణ్య, లక్ష్మారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సభ్యుడు దండ శోభ విక్రమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మైనారీ నాయకులు ఉస్మాన్ పాష, వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలిపిన గిరిజన గ్రామస్తులు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరి ధిలో ఉన్న శాత్రాజ్ పల్లి గ్రామాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలో వీలినం కాబోతున్నట్లు అందిన సమాచారం మేరకు గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తూ.. వెంటనే ఇక్కడ విషయాన్ని మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు దృష్టికి శాత్రాజ్ పల్లి గ్రామస్తులు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన జగన్ మోహన్ రావు మంత్రి శ్రీధర్ బాబు తో మాట్లాడి శాత్రాజ్ పల్లి గ్రామాన్ని పెద్దపల్లి జిల్లా పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఉంచాలని గ్రామస్తుల విన్నపాన్ని మరోమారు విన్నవించగా ఉన్నతాధికారులకు మంత్రి సానుకూలంగా గ్రామాన్ని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉండే విధంగా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. ఈ మేరకు నాగినేని జగన్ మోహన్ రావు ఇక్కడి సమస్యను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి తమ గ్రామాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కలపకుండా చూసిన జగన్ మోహన్ రావు కి మంత్రి శ్రీధర్ బాబు కి గిరిజన గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఓటర్ లిస్టులో శాత్రజ్ పల్లి గ్రామస్తుల పేర్లు లేకుండా పోవడమే విషయం బయటకి 2025 సంవత్సరం సంబంధించిన నూతన ఓటర్ జాబితాలో పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామస్తుల సుమారు 156 మంది పేర్లు ఓటర్ జాబితాలో లేకపోవడంతో ఈ విషయం బయటపడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు మాజీ జెడ్పిటిసి జగన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లి పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి ఓటర్ జాబితాలో పేర్లు వచ్చే విధంగా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ జాబితాలో పేరు లేకపోతే ఎంపీటీసీ స్థానం తగ్గుతుందని జగన్ మోహన్ రావు మంత్రి తో చర్చించినట్లు తెలిసింది. కాగా శాత్రాజ్ పల్లి గ్రామస్తులు పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని కొనసాగుతామని మరో మారు తేల్చి చెప్పారు. తమ సమస్యపై స్పందించిన మంత్రికి మరో మారు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వదేశీయులకు బేడీలు వేసినా స్పందించని మోదీసర్కార్..

భారతీయులకు బేడీలు వేసి పంపిస్తున్న ట్రంప్ దురహంకార చర్యల్ని ఖండించండి

సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** భారతీయులకు బేడీలు వేసి పంపిస్తున్న ట్రంప్ దురహంకార చర్యల్ని ఖండించాలని,స్వదేశస్థులకు ట్రంప్ బేడీలు వేసిన స్పందించని మోడీ చర్యలు సిగ్గు చేటని తీవ్రంగా విమర్శించారు.జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కే.రాజన్న మాట్లాడుతూ భారతీయులను నేరస్తులుగా చెప్పి యుద్ధకైదిలను ట్రీట్ చేసినట్లు చేతులకు కాళ్లకు బేడీలు వేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దురఅహంకారపూరిత చర్యలను ప్రజలు ప్రజాస్వామికవాదులు మేదావులు ఖండించాలని అన్నారు.ప్రపంచ దేశాల ప్రజల్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అవమాన పరుస్తూ,ఆత్మభిమానం దెబ్బతినెలాగా జులుం ప్రదర్శిచడం సిగ్గు చేటు అన్నారు.ప్రపంచ దేశాలు ట్రంప్ చర్యలను వ్యతిరేకిస్తు నిరసన తెలుపుతుంటే మన దేశప్రధాని మోడీ మాత్రం మౌనం వహిస్తూ ట్రంప్‌కు మద్దత్తు ఇవ్వడం శోచనీయం అన్నారు.ఎన్నికల్లో ట్రంప్ గెలుపు కొసం మద్దుత్తు ఇచ్చినందుకు మోడీకి ట్రంప్ ఇలా షాక్ ఇచ్చాడని అన్నారు.భారతీయ పౌరులను అవమానంకు గురిచేసిన బిజెపి పార్టీ ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు.తోటి హిందువులకు తీవ్రమైన అవమానం జరిగిన స్పందించక పోవడం దగకోరు తనమే అవుతుంది అన్నారు.హిందువుల కోసమే పనిచేస్తున్నామంటున్న ప్రధాని మోడీ హిందువులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న అకృత్యాలను ఖండించక పోవడం తన నకిలీ హిందుత్వాన్ని తెయలియజేస్తుంది.అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విదానాలను నిరసిస్తూ ప్రజలువ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపును ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిఒరామయ్య.జిల్లా నాయకులు ఎం.బక్కన్న ఎస్.గంగన్న ఎండి.గపూర్,పాల్గొన్నారు.

# మగ్గిడి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం వార్షికోత్సవం నిర్వహించడం చాలా అభినందనీయమని ఆర్మూర్ మండల విద్యాశాఖాధికారి పింజ రాజ గంగారాం పేర్కొన్నారు. ఆదివారం మగ్గిడి ప్రాథమిక పాఠశాల ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులందరు ఉన్నత స్థాయిలో విద్యార్హతలు, శిక్షణ కలిగి పోటీ పరీక్షల్లో నెగ్గి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించి అహర్నిశలు కష్టపడి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతారని వారన్నారు. ప్రభుత్వం ఉచిత దుస్తులు, విద్య, పుస్తకాలు, నోటు బుక్కులు, మధ్యాహ్న భోజనం లాంటి ఎన్నో పథకాలు కల్పిస్తున్నాయని వారన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలల్లోచేర్పించి వాటిని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జామలుద్దిన్, పిప్రి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత, పిఆర్‌టియు ఆర్మూర్ రూరల్ మండల అధ్యక్షులు ఇటేమ్ గోపాల్, ప్రధాన కార్యదర్శి సంగెం అశోక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, బాలరాజు, రూరల్ మండల అసోసియేట్ అధ్యక్షులు గోపి గంగాధర్, కార్యదర్శి సౌడా సంతోష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ సోదర సంఘాల బాధ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్మూర్‌లో ఘనంగా పిఆర్‌టియు దినోత్సవం




**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఆదివారం పిఆర్‌టియు భవనంలో ఆర్మూర్ అర్బన్, రూరల్ అధ్యక్షులు గద్దె గంగాధర్, ఇట్టం గోపాల్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మణ్ పటేల్, ప్రధాన కార్యదర్శి జలందర్, అర్బన్, రూరల్ ప్రధాన కార్యదర్శులు నరసింహారెడ్డి, సంఘం అశోక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, అశ్వక్ హైమద్, జక్రాన్‌పల్లి మండల అధ్యక్షులు గోపి, లక్ష్మణ్, మండల కార్యదర్శి సౌడ సంతోష్, అర్బన్ అసోసియేట్ గంగ నరసయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో మొదలైన స్థానిక ఎన్నికల సందడి

**ప్రజాపక్షం/ వీర్నపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికలు ఈ నెలలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం కసరత్తు చేయడంతో పల్లెల్లో ఎన్నికల సందడి మొదలైంది. మండలంలో మొత్తం 17 గ్రామాలు,132 వార్డులుండగా 11863 ఓటర్లు ఉన్నారు. మూడు విడతలలో ఎన్నికలు నిర్వహణ ఉండగా, రిజర్వేషన్ల జాబితా కోసం వేచి చూస్తున్నారు. పలు గ్రామాలలో అధికార కాంగ్రేస్ పార్టీ, ప్రతిపక్ష బిజేపి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆశావాహులు పార్టీ ముఖ్యనేతలతో మంతనాలు జరుపుతూ పోటీ కోసం సన్నద్ధం అవుతున్నారు. ఇదిలా ఉండగా ప్రజలు మాత్రం నిస్వార్థంగా ఉండి, గ్రామాభివృద్ధికి పాటుపడే వ్యక్తులకు పట్టం కట్టే యోచనలోఉన్నారు.